క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీ కండువా కప్పుతున్న పుట్ట మధు

మంథని: మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్‌ఎస్‌ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని ముత్యాలమ్మవాడకు చెందిన 50 మంది, కమాన్‌పూర్‌ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్‌ గ్రామానికి చెందిన సుమారు 100మంది మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మంథనిలో బీఆర్‌ఎస్‌ మంథని అభ్యర్థి, జెడ్పీచైర్మన్‌ పుట్ట మధు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఆనాడు ఎమ్మెల్యే ఉన్న సమయంలో రాజాపూర్‌ వాసులు అనేక పనులు కావాలని తన దృష్టికి తీసుకువచ్చారని, గుడి కావాలని, మంగపేట రోడ్డు కావాలని కోరడంతో ఆనాడు రూ.3కోట్ల నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు.

బీఎస్పీలో చేరిక

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామానికి చెందిన పలువురు మంగళవారం బీఎస్పీలో చేరారు. వారికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్‌ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్లికొండ శ్రీకాంత్‌, బింగి రమేశ్‌, మంచర్ల శ్రీనివాస్‌, రాజ్‌కుమార్‌, భూమేశ్‌, గుమ్ముల నర్సయ్య పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు చిలుక రామ్మూర్తి, సరిత పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్‌ 39వ డివిజన్‌ గౌతమినగర్‌కు చెందిన దండిగారి రవి కిడ్నీల సమస్యతో బాధపడుతున్నాడు. కాగా మంగళవారం సేవా స్ఫూర్తి ఫౌండేషన్‌ అధ్యక్షుడు మడిపల్లి మల్లేశ్‌ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు.ప్రతినిధి వినోద్‌ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆదర్శం.. 'సర్వేపల్లి'



విగ్రహం ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్‌: ఉపాధ్యాయ లోకానికి డాక్టర్‌ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శనీయులని, తత్వవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవచేసి ఉపాధ్యా వృత్తికి వన్నెతెచ్చిన మహనీయులని రాధాకృష్ణ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్‌ తులా మనోహర్‌రావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌ జెడ్పీ హైస్కూల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1984–85లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రాధాకృష్ణన్‌ విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పెద్దరాతుపల్లి సర్పంచు ఓరుగంటి కొమురయ్య, హెచ్‌ఎం రమేశ్‌, పూర్వ విద్యార్థులు ఆడెపు రాజు, శ్రీనివాస్‌, మంజుల, స్వామి, ఫీర్‌, రవీందర్‌, శ్యాం, రాజిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటుహక్కు కలిగి ఉండాలి

కాల్వశ్రీరాంపూర్‌: అర్హులందరూ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్‌ జాహెద్‌ పాషా అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌ జెడ్పీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు ఓటుహక్కు, ఓటరు నమోదు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం వంటిదని, ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్‌ఎం రమేశ్‌, ఆర్‌ఐ వైశాలి, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి



ప్రచారం చేస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్‌: పురాతన కట్టడాలను కాపాడడంలో పాలకులకు కనీస శ్రద్ధ లేదని, ఆలయాల ఆధునీకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్‌ చేశారు. పెద్దపల్లి మండలం ముత్తారం, ధర్మాబాద్‌ గ్రామాల్లో మంగళవారం మన ఊరు..మన ఉష కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో రంగనాయకస్వామి ఆలయానికి చెందిన భూములను బడాబాబులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. నాయకులు వెంకటేశ్‌, సవిత, దుర్గయ్య, గోపాల్‌, అనిల్‌, రియాజ్‌, ప్రశాంత్‌, శారద, అజీం, కొమురయ్య, రమేశ్‌, నిర్మల, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సుల్తానాబాద్‌రూరల్‌: టీచర్లకు సన్మానం



పెద్దపల్లిరూరల్‌: గాయత్రి కళాశాలలో..



జ్యోతినగర్‌: జెడ్పీ హైస్కూల్‌లో..



ఓదెల: పెద్దకొమిరలో టీచర్లకు సన్మానం



కమాన్‌పూర్‌లో..



ధర్మారం: సన్మానిస్తున్న వాసవీక్లబ్‌ సభ్యులు



ముత్తారం: మోడల్‌ స్కూల్‌లో..



యైటింక్లయిన్‌కాలనీ: టీచర్లకు సన్మానం



కాల్వశ్రీరాంపూర్‌లో..



జూలపల్లి: ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



రామగుండం: టీచర్‌ వేషధారణలో చిన్నారులు



పాలకుర్తి: ఆలీవర్‌ పాఠశాలలో..

జిల్లావ్యాప్తంగా పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, మోడల్‌ స్కూళ్లు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్‌ పార్టీ, లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులే గురువులుగా తరగతి గదుల్లో బోధించారు. ఉపాధ్యాయులకు పూలు అందించి సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్‌

కేసీఆర్‌ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్‌

గోదావరిఖని: సీఎం కేసీఆర్‌ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ అన్నారు. మంగళవారం స్థానిక తిలక్‌నగర్‌ విశ్వం కమ్యూనిటీహాల్లో రమేశ్‌నగర్‌ ఆదర్శ ఆటో డ్రైవర్‌ అండ్‌ ఓనర్స్‌ అసోసియేషన్‌ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం పాలన సాగుతోందన్నారు. నాయకులు నీరటి శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్‌ పాముకుంట్ల భాస్కర్‌, నాయకులు ఇనుముల సత్యం, అక్షర మల్లేశ్‌, అంజయ్య, ఆటో యూనియన్‌ నాయకులు ఈర్ల అయిలయ్య, నీలారపు రవి, మాటేటి రాజేశం, రాజేందర్‌, రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్‌ అధ్యక్షుడు శ్రీపతి మొగిలి, ప్రధాన కార్యదర్శి బండ రాజు, మాటేటి రాజేశం, శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయ పూర్వ వైభవానికి కృషి

గోదావరిఖని: జనగామ గ్రామంలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయం పూర్వ వైభవానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సుమారుగా రూ.50 లక్షల నిధులతో కార్యచరణ రూపొందించామన్నారు. నగర మేయర్‌ బంగి అనిల్‌కుమార్‌, డిప్యూటీ మేయర్‌ నడిపల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు జనగామ కవితాసరోజిని, దాతు శ్రీనివాస్‌, నాయకులు నారాయణదాసు మారుతి, గంగ శ్రీను, జనగామ రాజనర్సు, రమేశ్‌ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ నాయకులు

బీజేపీ సీనియర్‌ నాయకులు వెంకన్న, శంకర్‌, కత్తరసాల మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షిప్త వార్తలు

✦ రోడ్లపై చెత్తవేసిన దుకాణాలకు జరిమానా

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై చెత్త వేస్తున్న దుకాణ యజమానులపై బల్దియా అధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. మంగళవారం గోదావరిఖని మార్కండేయాలనీలో రెండు దుకాణాల నిర్వాహకులు రోడ్లపై చెత్త వేయడంతో డిప్యూటీ కమిషనర్‌ త్రియంబకేశ్వర్‌రావు రూ.వెయ్యి చొప్పున జరినామా విధించారు. మరోసారి రోడ్లపై వేస్తే మున్సిపల్‌ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ నాగభూషణం, శానిటరీ సూపర్‌వైజర్‌ గాంధీ, నరేశ్‌ పాల్గొన్నారు.

✦ అంతర్గాం పీఎస్‌ను సందర్శించిన ఏసీపీ

రామగుండం: అంతర్గాంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌ ప్రాంగణంలో మొక్కలు నాటారు. క్రైం రికార్డులు, కేసుల నమోదు, పెండింగ్‌ కేసుల వివరాలను ఎస్సై సంతోష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్‌, పోలీస్‌స్టేషన్‌ సిబ్బంది ఉన్నారు.

✦ పరామర్శ

ఓదెల: ఓదెలకు చెందిన ముస్తఫా, బోడకుంట శ్రీధర్‌, బుద్దె పోశాని, రాచర్ల కనుకమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.

✦ బాధిత కుటుంబానికి సాయం

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌ గ్రామానికి చెందిన నిరుపేద ఆసంపెల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారాల నిమిత్తం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రూ.5వేలు, కేసీఆర్‌ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌ రూ.5వేలు పంపించగా సర్పంచ్‌ మాంకాలి తిరుపతి, కేసీఆర్‌ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశం బాధిత కుటుంబానికి అందజేశారు.

✦ మత్స్య సహకార సంఘం కమిటీ ఎన్నిక

ముత్తారం: ముత్తారం మండలం మైదంబండ గ్రామశాఖ మత్స్యసహకార సంఘం అధ్యక్షుడిగా పందుల భాస్కర్‌, ఉపాధ్యక్షుడు ఎర్రం మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పుట్ట శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని గ్రామ సర్పంచ్‌ ఎర్రం శారద, ఎంపీటీసీ బియ్యని శ్యామల అభినందించారు.

✦ ఆర్‌ఎంపీ అసోసియేషన్‌ అధ్యక్షుడిగా కొలిపాక శంకర్‌

కమాన్‌పూర్‌: ఆర్‌ఎంపీ అసోసియేషన్‌ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలిపాక శంకర్‌, ప్రధాన కార్యదర్శిగా బర్ల శ్రీనివాస్‌, ఉపాధ్యక్షుడిగా తీగల మధు, కోశాధికారిగా టిక్కం జగన్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

✦ జీజీహెచ్‌లో సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలి

కోల్‌సిటీ: గోదావరిఖని జీజీహెచ్‌ ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిని, రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న సూపర్‌వైజర్లపై వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఫైట్‌ ఫర్‌ బెటర్‌ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్‌ డిమాండ్‌ చేశారు. స్వీపర్లు, పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, మహిళలను వేధిస్తున్న సూపర్‌వైజర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పులు చేస్తున్న సూపర్‌వైజర్లను వెంటనే తొలగించాలని డిమాండ్‌ చేశారు.

✦ ఆర్డీవోకు వినతి

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌ గ్రామంలో హెల్త్‌ సబ్‌ సెంటర్‌కు స్థలం కేటాయించాలని మంగళవారం ఆర్డీవో హనుమనాయక్‌కు సర్పంచ్‌ పల్లె ప్రతిమ వినతిపత్రం అందజేశారు. హెల్త్‌ సబ్‌ సెంటర్‌ నిర్మాణానికి ప్రభుత్వం, సింగరేణి తరఫున నిధులు మంజూరయ్యాయని సబ్‌స్టేషన్‌ పక్కన గల స్థలాన్ని కేటాయించాలని కోరారు.

✦ బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం

సుల్తానాబాద్‌రూరల్‌: బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హన్మయ్య అన్నారు. సుల్తానాబాద్‌ మండలం మంచిరామి నుంచి వివిధ పార్టీలకు చెందిన వారు మంగళవారం బీఎస్పీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ నాయకులు నిఖిల్‌, మల్లయ్య, చంద్రయ్య, మల్లేశ్‌, శ్రీనివాస్‌, లింగయ్య, సాయి, రాజమల్లు ఉన్నారు.

✦ ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని ఐపీఎస్‌ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్‌ మాటేటి సంజీవ్‌ కుమార్‌, ప్రిన్సిపాల్‌ కృష్ణప్రియ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జెడ్పీటీసీ శారద

రామగిరి: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్‌ జయంతి సందర్భంగా మంగళవారం రత్నాపూర్‌ ప్రభుత్వ పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. సర్పంచ్‌ పల్లె ప్రతిమ, వైస్‌ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్‌,ఆర్‌ఎస్‌ఎస్‌ అధ్యక్షుడు మ్యాదరబోయిన కుమారస్వామి, ఎంపీటీసీ దర్ముల సంపత్‌,ఉపసర్పంచ్‌ దుబ్బాక సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి బైక్‌ బహూకరణ



బైక్‌ అందిస్తున్న యాదగిరిగౌడ్‌

జ్యోతినగర్‌: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్‌ చైర్మన్‌ యాదగిరిగౌడ్‌ ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో 30ఏళ్ల నుంచి పనిచేస్తున్న సీనియర్‌ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌కు బైక్‌ బహూకరించారు. కార్యక్రమంలో మందమర్రి లిటిల్‌ ఫ్లవర్‌ విద్యాసంస్థల అధినేత దామెర్ల సిద్దయ్య, జూనియర్‌ జడ్జిగా ఎంపికైన కుమారి దామెర్ల ప్రీతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలంతా ఏకం కావాలి

పెద్దపల్లిరూరల్‌: బీసీలంతా ఏకం కావాలని బీసీ నాయకులు దాసరి ఉష, బి.రమేశ్‌గౌడ్‌, ఎస్‌.శంకర్‌ అన్నారు. పెద్దపల్లిలోని జెండా కూడలిలో మంగళవారం బీసీ సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. హైదరాబాద్‌ సరూర్‌నగర్‌లో 10న జరగనున్న బీసీ సింహగర్జన బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

వరదనీటితో నిండిన అండర్‌బ్రిడ్జి



ఓదెల: ఓదెల రైల్వేస్టేషన్‌ సమీపంలోని రైల్వే అండర్‌ బ్రిడ్జి వర్షం నీటితో నిండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో అండర్‌ బ్రిడ్జిలో నీరు చేరింది. దీంతో ఓదెల నుంచి పొత్కపల్లి, కొమిర, జమ్మికుంట వైపులకు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సమస్య పరిష్కరించాలని ఓదెల గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

డివిజన్లలో మున్సిపల్‌ కమిషనర్‌ పర్యటన



పనులను తనిఖీ చేస్తున్న కమిషనర్‌

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో మంగళవారం డిప్యూటీ కమిషనర్‌ త్రియంబకేశ్వర్‌రావుతో కలిసి మున్సిపల్‌ కమిషనర్‌ సీహెచ్‌.నాగేశ్వర్‌ పర్యటించారు. శానిటేషన్‌ పనితీరును తనిఖీ చేశారు. నిండిన మ్యాన్‌హోళ్లను అప్పటికప్పుడు శుభ్రం చేయించారు. అండర్‌ గ్రౌండ్‌ డ్రెయినేజీ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. హిందూ శ్మశాన వాటికను పరిశీలించిన కమిషనర్‌, వెంటనే ఎత్తుగా పెరిగిన చెట్లకు ట్రిమ్మింగ్‌ చేయించాలని, విద్యుత్‌ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గౌతమినగర్‌లోని డీఆర్‌సీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డీఈ హన్మంత్‌నాయక్‌ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలి



ఓటు వేస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్‌: విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలని కేరళ మోడల్‌ హైస్కూల్‌ కరస్పాండెంట్‌ ఎస్‌.నాయర్‌ అన్నారు. సాధారణ ఎన్నికల ప్రక్రియ విధానాన్ని తెలియజేసేలా పట్టణంలోని కేరళ మోడల్‌ హైస్కూల్‌ విద్యార్థులకు మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు గుర్తులు కేటాయించి, బ్యాలెట్‌ పేపర్‌ ద్వారా ఓటింగ్‌ ప్రక్రియ నిర్వహించారు. కరస్పాండెంట్‌ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ముఖ్యమైనవని, విద్యార్థులకు ఎన్నికలు, ఓటుహక్కుపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్కూల్‌ లీడర్‌, డిప్యూటీ లీడర్‌, స్పోర్ట్స్‌ సెక్రటరీ, పర్యావరణ సెక్రటరీ, ఆర్ట్స్‌ క్లబ్‌ సెక్రటరీ పదవులకు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీ చేసిన విద్యార్థులు తమ కేటాయించిన గుర్తులను ప్లే కార్డులో ప్రదర్శిస్తూ విద్యార్థులను ఓటు అడిగే విధానం పలువురిని ఆకట్టుకుంది. స్కూల్‌ ప్రిన్సిపాల్‌ స్మిత ఎస్‌.నాయర్‌, టీచర్లు రాజయ్య, కిరణ్‌, అలీ, రామచంద్రం, సంధ్య, అజయ్‌ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ గెలుపు కోసం కృషి చేయాలి



చిలుక సతీశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

సుల్తానాబాద్‌: కాంగ్రెస్‌ అసెంబ్లీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్‌ కోరారు. పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా సుల్తానాబాద్‌లో మంగళవారం సతీశ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఆదరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో దాసరి సతీశ్‌, ఒర్రె అజయ్‌ వాలి, గడ్డం అనిల్‌, కోల విజయ్‌, మాథిస్‌, బోగ సాయి, రాకేశ్‌, సంతోష్‌, ఆనంద్‌, శ్రీధర్‌, వినయ్‌, అభిలాష్‌రావు ఉన్నారు.

సర్వీస్‌ రోడ్డుపై ప్రైవేట్‌ నెట్‌వర్క్‌ గుంతల తవ్వకాలు



గుంత తవ్వుతున్న దృశ్యం

జ్యోతినగర్‌: రాజీవ్‌ రహదారి సర్వీసు రోడ్డుపై ఓ ప్రైవేట్‌ నెట్‌వర్క్‌కు సంబంధించిన వారు తారు రోడ్డుపై తవ్వకాలు చేపట్టారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్‌ టౌన్‌షిప్‌ బి–గేట్‌ నుంచి గోదావరిఖని బస్‌స్టేషన్‌ వైపు వెళ్లే సర్వీసు రోడ్డులో గుంతలు తవ్వి స్తంభాల ఏర్పాటుకు అనుమతి ఎవరిచ్చారని, నిత్యం రోడ్డుపై వెళ్లె వారికి సర్వీసు రోడ్డుపై స్తంభాలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై తవ్వుతున్న గుంతలను సంబంధిత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నియామకం

కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడిగా అబ్బయ్యగౌడ్‌



సుల్తానాబాద్‌: కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడిగా వేగోళం అబ్బయ్యగౌడ్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ ఠాకూర్‌ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఉత్తర్వులు కాపీని ఆయనకు అందజేశారు.

కాల్వశ్రీరాంపూర్‌ అధ్యక్షుడిగా సదయ్య



కాల్వశ్రీరాంపూర్‌: కాంగ్రెస్‌ కాల్వశ్రీరాంపూర్‌ మండల నూతన అధ్యక్షుడిగా తారుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌ గాజనవేన సదయ్య యాదవ్‌ ఎంపికయ్యారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌, ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్‌కు సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

జూలపల్లి మండల అధ్యక్షుడి శ్రీనివాస్‌



జూలపల్లి: కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడిగా పెద్దాపూర్‌ గ్రామానికి చెందిన సీనియర్‌ నాయకుడు బొజ్జ శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్‌ మక్కాన్‌సింగ్‌ ఉత్తర్వులు విడుదల చేశారు. పెద్దపల్లిలో నిర్వహించిన సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు శ్రీనివాస్‌ను నియమించగా, మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు అభినందించారు.

మండల సమావేశానికి అధికారులు హాజరయ్యేనా?

నేడు కమాన్‌పూర్‌లో సర్వసభ్య సమావేశం

కమాన్‌పూర్‌: మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల డివిజన్‌, మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడంతో ప్రతి సమావేశంలో అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరయ్యేలా చూస్తామని చెప్పినా.. అధికారులు హాజరుకావడం లేదు. ఎంపీపీ రాసకొండ లక్ష్మి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. మండలంలో ముఖ్యంగా మిషన్‌ భగీరథ, విద్యుత్‌ సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలపై సమావేశంలో చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నప్పటికీ ఆ శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో గత సమావేశంలో సర్పంచ్‌లు ఎంపీడీవో కార్యాలయంపైకి ఎక్కి నిరసన తెలిపారు. వచ్చే సమావేశానికి సమస్య పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటిని పరిష్కరించకపోగా తాము సమావేశానికి వచ్చి ఏం మాట్లాడాలని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.

తహసీల్దార్‌కు అంగన్‌వాడీ టీచర్ల సమ్మె నోటీసు



సమ్మె నోటీసు అందిస్తున్న అంగన్‌వాడీలు

మంథని: తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని 11 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు అంగన్‌వాడీ ఉద్యోగులు మంగళవారం మంథని తహసీల్దార్‌ రాజయ్యకు సమ్మె నోటీస్‌ అందించారు. తమని పర్మినెంట్‌ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో మంథని ప్రాంతం నుంచి అంగన్‌వాడీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలకు ప్రజానీకం మద్దతుగా నిలవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గణేశ్‌ కోరారు. సుగుణ, సునీత, వరుణ, రాజమ్మ ఉన్నారు.